కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 27 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 268 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

2

## శ్రీతేజ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్



2

# ప్రమాదంలో గాంధీ వారసత్వం



**ఆర్ఎస్ఎస్, బీజేపీపై సోనియా ధ్వజం**
**రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఖర్గే**
**బెళగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు ప్రారంభం**

బెంగళూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్): మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ..మిగతా 2లో

## హైదరాబాద్‌లో....

# హాలీవుడ్ షూటింగ్‌లు

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉప సంఘం

**సినీ పరిశ్రమ సమస్యలపై కమిటీ వేసుకోండని సూచన**



**తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి**
**సామాజిక దుర్మార్గాలపై పోరాడండి**
**హైదరాబాద్‌లో ప్రపంచ సినిమాపై సదస్సు ఏర్పాటుకు యత్నం**
**ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం**
**ప్రభుత్వంతో కలసి పని చేస్తామన్న ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు**
**సినీ ప్రముఖుల భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ డిసెంబర్ 26 (నిఘా న్యూస్) కలసి పనిచేద్దాం రండి. తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం ..మిగతా 2లో



## మహా కుంభమేళాకు 45 కోట్ల మంది

# వస్తారని అంచనా

**జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో నిర్వహణ**
**12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే మహా కుంభమేళా**
**ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు**
**అండర్ టన్నెల్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు**

అలహాబాద్ డిసెంబర్ 26(నిఘా న్యూస్) మహా కుంభమేళ 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు అధికారులు. ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే ..మిగతా 2లో



## రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను

# ఆమోదించిన సీడబ్ల్యూసీ

## దేశంలో కులగణనను సత్వరమే ప్రారంభించాలని డిమాండ్

బెల్గామ్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్): కర్ణాటకలోని బెల్గామ్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. బెలగావి కర్ణాటకలోని బెలగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. 'దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుంది. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలి. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం ..మిగతా 2లో

## కామారెడ్డిలో ఎస్సై..

# మరో ఇద్దరి ఆత్మహత్య

**ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి**
**చెరువులో గుర్తింపు.. ముమ్మర దర్యాప్తు**

కామారెడ్డి డిసెంబర్ 26 (నిఘా న్యూస్): పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం ..మిగతా 2లో





## జనవరి నుండి పర్యటనకు

# జగన్ సమాయత్తం

**కేడర్‌ను కాపాడుకునే యత్నం**
**కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం**
**కొత్త ఎత్తులతో ప్రజల్లోకి వెళ్లేలా వైకాపా అడుగులు**

2

## ఇండియాలో కూటమిలో

# భగ్గుమన్న విభేదాలు



**ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు?**

2

# చలితో ఉత్తరాది గజగజ

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**
**రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం**



2



# ప్రమాదంలో గాంధీ వారసత్వం

మొదటి పేజీ తరువాయి...

సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్రయం కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిరదని అన్నారు. న్యూ ఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్దాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్దాంతాలు, బీఆర్ అంబేద్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల పక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోందని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా బెళగావిలో 'నవ సత్యాగ్ర హ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్దరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



**న్యూఢిల్లీ డిసెంబర్ 26 (నిఘా న్యూస్)** ఆర్థిక సంస్కరణల సూత్రధారి, యూపీఏ కూటమికి ప్రధానిగా 2004-14 మధ్య పని చేశారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో కన్నుమూశారు. 1991లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

# రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఆమోదించిన సీడబ్ల్యూసీ

మొదటి పేజీ తరువాయి...

జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలి. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చాం. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాలి. భాజపా మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కులగణన దేశంలోనే మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలి. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# ఇండియాలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు


## ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

**న్యూఢిల్లీ డిసెంబర్ 26 (నిఘా న్యూస్)** ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాల్కైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో.... హాలీవుడ్ షూటింగ్‌లు

మొదటి పేజీ తరువాయి...

దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సీఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సీఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడిరది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్




ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్నీ ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశం చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిరదనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

# జనవరి నుండి పర్యటనకు జగన్ సమాయత్తం

**అమరావతి డిసెంబర్ 26(నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఘోరంగా పరాజయం పాలయ్యాక ఇప్పుడు మళ్లీ తమదే అధికారం అంటూ ఆ పార్టీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వానికి కాలంచెల్లిందని విమర్శలు చేయి స్తున్నారు. ఆరునెలల్లోనే ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టుకుందని, అన్నిరంగాల్లోనూ విఫలంఅయ్యిందని విమర్శలు చేస్తోంది. జనవరి నుంచి నియోజకవర్గాల బాట పట్టాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించుకున్నారు. దీనికి తగ్గట్టుగానే కేడర్, లీడర్‌లను సమాయత్తం చేసేందుకు అదిగో ఎన్నికలు అన్నట్టు ప్రచారం చేస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఉంది. దీనిపై జేపీసీ స్టడీ చేస్తోంది. అది వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ఆమోదం పొందుతుంది. అది అమోదం పొంది అమల్లోకి వస్తే మాత్రం 2027లోనే ఎన్నికలు వస్తాయని వైసీపీ చెబుతోంది. అధినేత నుంచి గల్లీ లీడర్ వరకు అంతా అదే ప్రచారం చేస్తున్నారు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా చాలా మంది వైసీపీ నేతలు తేరుకోలేక పోతున్నారు. అలాంటి తీర్పు ఎలా ఇచ్చారనే మధనపడుతున్నారు. మరికొందరు కూటమి పార్టీల్లో ఏదో పార్టీలో చేరిపోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఆ పని చేశారు కూడా. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌లు లేక పోవడంతో ఎవరితో నడవాలో తెలియని పరిస్థితిలో కేడర్ ఉంది. ఇలాంటి స్థితిని హ్యాండిల్ చేయలేకుంటే పార్టీకి భారీగా డ్యామేజ్ తప్పదని గ్రహించిన వైసీపీ ఇదిగో ఎన్నికలు అంటూ ప్రచారం చేస్తోంది. ఒక వేళ 2027లో ఎన్నికలు జరిగితే ఇంకా మూడేళ్లే నాలుగేళ్లే ఉందని నేతలంతా జనంలో ఉంటారని వైసీపీ ప్లాన్. కేడర్‌లో కూడా ఉత్సాహం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలతో దేశ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఆ పార్టీ ఐదేళ్లు తిరిగే సరికి 11 స్థానాలకు పరిమితం అయింది. ఈ షాక్‌లో ఉన్న కేడర్‌ను, పక్క పార్టీల వైపు చూస్తున్న లీడర్‌ను తమతో ఉంచుకునేందుకు ఎన్నికల పాట అందుకుంది. జమిలీ ఎన్నికలు 2027లోనే వస్తాయని అప్పటి కూటమిపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటుందని నూరి పోస్తోంది. దీన్నే జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పగ్గాలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోంది. మరోవైపు పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతోంది. అమరావతిని పట్టాలు ఎక్కిస్తోంది. హామీల అమలు విషయంలో మాత్రం కాస్త తడబాటు ఉంది. దీన్నే వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకుంటోంది . ప్రజల్లో వ్యతిరేకత మరింతగా పెంచేం దుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలోనే రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సరిగా జరగడం లేదని ధర్నాలు చేపట్టింది. విద్యుత్ ఛార్జీలపై కూడా నిరసనలు చేసేందుకు సిద్ధమైంది. ఇలా వివిధ సమస్యలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నగదు బదిలీ పథకాలను గుర్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ఆపేసిందన్న ప్రచారానికి తెరతీసింది. అందుకే అప్పట్లో జగన్ ఉండి ఉంటే అనే ప్రచారం తీసుకొచ్చింది. అది పెద్దగా వర్కౌట్ కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తే పార్టీ మారే వారి ఆలోచన కూడా మార్చవచ్చని చెబుతున్నారు. కూటమి హౌస్‌ఫుల్ అయినందున వైసీపీ నుంచి దూకేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లు తగ్గుతారని పాన్. ఇలా నలువైపులా ఆలోచించిన వైసీపీ 2027లోనే ఎన్నికలు రాబోతున్నాయని ఖచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రచారం ఎంపీలు, కింది స్థాయి నాయకులు మాత్రమే చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా అధ్యక్షుడు జగన్ అందుకున్నారు. పులివెందులలో పర్యటించిన జగన్ 2027లో ఎన్నికలు వస్తాయని వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేయలేదని హామీలు ఇచ్చిన ఇప్పుడు ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న చంద్రబాబు సర్కారుకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన కడప నేతలు, కార్పొరేటర్లు, కీలక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా, రాష్ట్ర రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కష్టాలు శాశ్వతం కావని పార్టీని అంటిపెట్టుకున్న వాళ్లకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని జగన్ అన్నారు. ఇలాంటి టైంలో వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని నేతలకు సూచించారు. దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేశామని అన్నారు. కేవలం అబద్దాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో కూర్చున్నా మన్నారు జగన్. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని గత ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం పని తీరును పోల్చి చూస్తారని అన్నారు. 2027లో జరిగే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మహా కుంభమేళాకు 45 కోట్ల మంది వస్తారని అంచనా

మొదటి పేజీ తరువాయి...



భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడిరది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌకర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించనున్నారు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

# చలితో ఉత్తరాది గజగజ

## దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

### రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిరది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోద్కెనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కామారెడ్డిలో ఎస్సై.. మరో ఇద్దరి ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేట లో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిరదని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి. అసలేం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

## ఎస్ రావు నగర్ లో ఏలూరి ఆసుపత్రి

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం ఏ ఎస్ రావు డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్, దమ్మాయి గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్ ఎండీ భాను చందర్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం



**మల్కాజిగిరి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నారు. ఈ నెల 28వ తేది శనివారం మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక వ్యాగనర్ కారు, ఒకటి ఆటో మొత్తం ఏడు వాహనాలకు వేలం పాట జరుగుతుంది. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనాలని అబ్కారి సిఐ ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రెండు వేల రూపాయల డిపాజిట్ తో పాటు ఏదయినా గుర్తింపు కార్డు తీసుకొని నేరుగా మల్కాజిగిరి అబ్కారి స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు అబ్కారి సీఐ చంద్రశేఖర్ 8712658737 లేదా ఎస్ఐలు 9533551949, 8074025752 నెంబర్లలో సంప్రదించాలని మల్కాజిగిరి అబ్కారీ సిఐ చంద్రశేఖర్ తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### రెవ.డా.ఆర్.పి.జయప్రకాశ్



**కర్నూలు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కర్నూల్ జిల్లా లోని తొలిసాపురం గ్రామం ఎం.బి.చర్చిలో క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. అందరూ నూతన వస్త్రాలు ధరించి ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీసస్ ప్రేయర్ పవర్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ. డా.ఆర్.పి.జయప్రకాశ్ క్రిస్మస్ సందేశంను వినిపించారు. యేసుక్రీస్తు దివి నుండి భువికి దిగి వచ్చి కన్యక మరియమ్మ గర్భంలో పుట్టాడని ఆయన అన్నారు. ప్రపంచం ప్రజలందరికి క్రిస్తు జన్మదినమును సంతోషంగా జరుపుకుంటున్నారని అయన అన్నారు. మానవుడు చేసిన పాపం లను ఒప్పుకొని వాటిని విడచి పెట్టి పరిశుద్ధులుగా ప్రభువును నమ్ముకోవాలని ఆయన చెప్పారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ దయ కనికరం జాలి ఇతరుల పట్ల మనం చూపాలని అదే నిజమైన క్రిస్మస్ పండుగ అని ఆయన భోదించారు. ఈ కార్యక్రమంలో రెవ డా.ఆర్.పి.జయప్రకాశ్, స్థానిక పాస్టర్ సామెలు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఐటి కోఆర్డినేటర్ కావలి శివకుమార్ ఉపాధ్యక్షులు తేజ, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి సురేష్,హేమంత్ కుమార్, దినేష్ కొప్పాల వెంకటేష్, లక్ష్మన్,మనీ, ఉదయ్, శ్రీనివాసులు,ముని చంద్ర, వెంకటరమణ యాదవ్, దినేష్ సాయి, దినేష్, గోపి, నవీన్, తులసి, రమేష్, హరి, మహేష్ మనీ, కత్తిమని వెంకటేష్, యాసిన్ భాష, చందు, మున్నా, రాజా, బాలాజీ,వీర మహిళలు కవిత, రాజ్యలక్ష్మి, లక్ష్మి, శారద, గాయత్రి, బత్తేమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణం నందు ది స్కూల్ పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి, వియంసి సర్కిల్, జయరాం రావు వీధి, బజార్ వీధి, తేరు వీధి, నెహ్రూ రోడ్డు, సినిమా వీధి, ఆర్టీసీ బస్టాండ్ వరకు టౌన్ డిఎస్పీ, సిఐలతో కలిసి ర్యాలీలో పాల్గొనడం జరిగింది. కానిస్టేబుల్ లకు హెల్మెట్లు అందించి, ర్యాలీలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని భద్రత పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీఎస్పీ, నరసింహ మూర్తి ఆర్టీవో సిఐలు, పోలీసు గోపి వెంకటేష్ తిమ్మప్ప బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ గరికపాటి రమేష్ సుబ్రమణ్యం అమర్నాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పతన అవినీతి లేని దేశాలు

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రిపోర్ట్ విడుదల చేసిన జేడీ లక్ష్మి నారాయణ




**హైదరాబాద్, డిసెంబర్ 25 నిఘా న్యూస్):** అవినీతి నిర్మూలన కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహాదారులు మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ, సంస్థ పౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు. మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ అవినీతి అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. అందుకని ట్రాన్సపరేషన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఉన్న దేశాలకు ఒక ర్యాంకు ఇస్తోంది దానిని సిపిఐ అంటారు. ప్రజల దృష్టిలో మా దేశంలో అవినీతి ఎంత ఉంది అనే దానిపై ర్యాంకింగ్ ఇస్తారు. ఈ ర్యాంకింగ్‌లో నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్ ఈ దేశాలు టాప్‌లో ఉంటాయి. అంటే ఆ దేశాలలో అవినీతి లేదు. ప్రపంచవ్యాప్తంగా మిగతా దేశాల్లో అవినీతి ఏలా తగ్గించాలి అనే దానిపై పరిశోధిస్తున్నారు. అవినీతి వలన ప్రభుత్వంలో ఉన్న అధికారులు సరిగ్గా పనిచేయరు. ప్రతి దానికి ఏదో ఒకటి ఆశిస్తారు. ఆ తర్వాత నాణ్యత కూడా లోపిస్తుంది. రోడ్లు వేస్తారు కాని అవి ఆరునెలల్లోనే పోతాయి దానికి ప్రధాన కారణం అవినీతి. కాబట్టి అవినీతి అనేది ప్రతి ప్రాంతంలో ఉంది. ప్రతి ప్రభుత్వ శాఖలో ఉంది. అవినీతి ఏ స్థాయిలో ఉందనే దానిపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలో వారు వారి వాలంటీర్ల ద్వారా సర్వే చేసి అవినీతి ఏలా ఉందనే దానిపై మళ్లీ ప్రభుత్వానికే రిపోర్ట్ అందజేస్తారు. ప్రభుత్వాలు దీనిపై చర్యలు తీసుకొని అవినీతి తగ్గించాలి. తెలంగాణలో ఈ సారి చేసిన సర్వేలో 14345మందిని సర్వే చేశారు. అన్ని వర్గాల వారిని, గ్రామ, పట్టణ, జిల్లా, నగరాల వారీగా అడిగారు. చాలా మంది బ్రోకర్ ద్వారా ఇస్తున్నారని చెప్పారు. మేము ఈ సర్వే ద్వారా ప్రభుత్వాన్ని ఎత్తి చూపడం లేదు. రిపోర్టు ఇలా ఉందని చెపుతున్నాం. ప్రభుత్వం కూడా ఈ రిపోర్టు చూసి అవినీతి నిర్మూలనకు ఏం చేయాలి అనేది ఆలోచించాలి. ప్రజలకు, అధికారులకు మధ్యలో ఉన్న కాంట్రాక్టును తగ్గించాలి. ఉదాహరణకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటును చూస్తే దానిని ఫేస్‌లెస్ అంటారు. ఇంతకు ముందు ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు అంతా ఆన్‌లైన్‌లో జరిగింది. దీనికి ప్రధాన కారణం అవినీతి. ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకోవాలి. ఇండిపెండెంట్ బాడీని ఏర్పాటు చేయాలి. రోడ్లు, ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు దాని మానిటరింగ్ ప్రజలకు వదిలేయాలి. అనేక సంధర్బాల్లో మనం అవినీతిని తగ్గించే అవకాశం ఉంది. కాని దానికి కావాల్సింది చిత్తశుద్ధి. మాకు సంబంధించిన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడం అనేది ప్రభుత్వాలు మానుకోవాలనీఎవరూ బాగా పనిచేస్తే వారికి రోస్టర్ పద్దతి ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి విమర్శ కాదు. ఎందుకంటే అవినీతి ఉందనేది ప్రతి ఒక్కరికి తెలుసు, అది ఏ స్థాయిలో ఉందని అది అంచనా వేసి ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని పాజిటివ్‌గా తీసుకొని ఇందులో ఏ విధమైన దిద్దుబాటు చెయ్యాలో ఆలోచన చేయాలనీ కోరారు. రిపోర్ట్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా ఆశయ సాధనకు కృషి

### 36వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కోరుకొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎవరైతే అండగా నిలబడతారో వారి తరపున ఉద్యమాలు, పోరాటాలు చేస్తారో వారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి సందర్భంగా ట్రైనింగ్ కళాశాల వద్ద రాధారంగా మిత్ర మండలి అధ్యక్షుడు వడ్డి మురళీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాతో పాటు డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జనసేన సిటీ ఇన్‌చార్జ్ అనుశ్రీ సత్యనారాయణ,వైసిపి మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్,గౌరిశెట్టి రమణ, దేశిరెడ్డి బల రామ నాయుడు, వక్కపాటి మురళీ,గెడ్డం రమణ, ఇసుకపల్లి శ్రీనివాస్, మద్దాల రవి,అడపా అనిల్, వైసిపి,జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి వంగవీటి మోహన్ రంగా అలుపెరగని కృషి చేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం రాజకీయ నాయకులు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషిచేస్తామని వెల్లడిరచారు. వడ్డి మురళీ ప్రతీ ఏటా రంగా వర్థంతి, జయంతి కార్యక్రమాన్ని అన్ని వర్గాల నాయకులను ఆహ్వానించి నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ గురువు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన రావు సూచనల మేరకు రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రంగా ఆశయ సాధనకు అందరి సహకారంతో కృషి చేస్తున్నామని తెలిపారు. రంగా వర్ధంతి సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు రాయుడు బాబ్జీ ఆకుల సతీష్, విన్నవాసు, అల్లాటి రాజు, వైవిడి ప్రసాద్,నల్లంశెట్టి వీరబాబు,మొండ్రు ప్రసాద్, భద్రరావు,గుణ్ణం శ్యామ్, ప్రసాద్,బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి

### ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్



**కర్నూలు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి లభిస్తుందని, అదే నిజమైన ఆనందమని ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్ స్వామి భక్తులకు ఉపదేశించారు. ధనుర్మాసం సందర్భంగా కర్నూలు నగర శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గోదా అంటే సకల సంపదలను ప్రసాదించే తల్లి అని, నియమనిష్ఠలతో భగవంతుడిని సేవించుకుంటే సకల సంపదలు మన వశమవుతాయని గోదాదేవి తన భక్తి మార్గం ద్వారా మనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ద్రవిడ వేదంగా విరాజిల్లుతున్న తిరుప్పావై పాశురాలు పారాయణం అనంత పుణ్యఫలమని, మధుర భక్తికి నిదర్శనమని అన్నారు. అఖండ విష్ణు సహస్రనామ పారాయణ సప్తాహంలో భాగంగా ఐదవ రోజు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, చైర్మన్ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు మహేశ్వర రెడ్డి, తల్లం సురేశ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, టి.శ్రీనాథ్, చిత్రాల వీరయ్య, వేముల జనార్దన్, భీమిశెట్టి ప్రకాశ్, లింగం కృష్ణయ్య, బాల సుధాకర్, వేదపండితులు రమేశ్ బట్టర్, కిరణ్ బట్టర్, మహిళా మండలి సభ్యులు ధర్మరాజు శైలజమ్మ, పాలాది విజయ, చంద్రకళ, తలుపుల సరిత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల గుండె చప్పుడు వంగవీటి మోహన్ రంగా

### అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో ఏరియా హాస్పిటల్ వంగవీటి మోహన్ రంగ సర్కిల్ వద్ద 36 వ వర్ధంతి వేడుకలు శ్రీకాళహస్తి బలిజ సోదరులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా 36 వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మోహన్ రంగా గారు ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలలోనూ అన్ని వర్గాలలోను ఎంతో సహాయ సహకారాలు అందించి 36 సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ కూడా అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉండడం ఆయన చేసిన సేవే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బలిజ నాయకులు ఉప్పు కిష్టయ్య, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, అంజూరు వెంకటేష్ బాబు, కొట్టే సత్యనారాయణ, పురుషోత్తం బాబు, మందల చంద్రమౌళి, పూడి రవి కుమార్, సిద్దులుగారి ప్రసాద్,కంట ఉదయ్ కుమార్, రాయల్,ఉత్తరాది శరవణ కుమార్,శ్రీవారి సురేష్, సెన్నీరు కుప్పం,చింతామణి యానాది,వేలూరు రమేష్,పత్తి మనీ,వల్లం గోపి, రవి,గోపాల్,నాగమల్లి రాజశేఖర్, కొట్టే నరేష్, కండ్రిగ భాస్కర్, లక్ష్మీపతి గంగాధరం, తీగల హరి,కంప సుబ్రహ్మణ్యం, బొగిసిం పాలెం కృష్ణ, గొట్టిపూడి చిరంజీవులు, కుంటిపూడి రాజ్ కుమార్ సుబ్రహ్మణ్యం శ్రీనాథ్, యశ్వంత్, మనీ,సూరి, బాల కాపు కులస్తులు పాల్గొన్నారు.

# గాదంకిలో రెవెన్యూ సదస్సు

### దరఖాస్తులు స్వీకరించిన తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్




**చంద్రగిరి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం గురువారం తాసిల్దార్ నిత్యానంద బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి,స్థానిక సర్పంచ్, టిడిపి నేత రమేష్,ఎంపీటీసీ శ్యామల,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ విచ్చేసి ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ,భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని అన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు.

## తెలంగాణ టెక్నికల్ కో-కన్వీనర్ గా కార్తీక్



**సిద్దిపేట, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** సిద్దిపేటలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సెల్ కో కన్వీనర్ గా కార్తీక్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ల పేరిట జరుగుతున్న వంటి దోపిడిని అరి కడతానని, ప్రైవేట్ యూనివర్సిటీలో ఫీజు దోపిడీలనూ, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ కోసం ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఏబీవీపీ కార్యక్రమాలను పెంచే విధంగా పనిచేస్తానని కార్తీక్ స్పష్టం చేశారు.

## చిలుకా నగర్ లో అయ్యప్ప స్వామి మండల పూజ



**చిలుకానగర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** చిల్కానగర్ లోని చిలకేశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత పాల్గొన్నారు. అనంతరం న్యూ రాంనగర్ కాలనీలో ప్రవీణ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి పూజలో ప్రత్యేక ఆహ్వానితులుగా అంబర్ పేట్ శంకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, శ్యామ్, బూర్గుల రమేష్ గౌడ్, గురుస్వాములు దాసరి కృష్ణ, అమృతరావ్, వాసు, కందాడి శ్రీనివాస్ రెడ్డి, అనసూయ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చిలుకానగర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏ.ఈ. వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, ఈస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్య హిల్స్, నవోదయ కాలనీ, హేమానగర్, కుమ్మరి కుంట, న్యూరామ్ నగర్ కాలనీ, మ్యాక్ డోల్ కాలనీ, గాయత్రి హిల్స్, సప్తగిరి కాలనీ, మల్లయ్య నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు సహకరించాలని వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు



**చోడవరం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశంలో స్థాపించి గురువారం నాటికి 100 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఐ మహిళా నాయకురాలు ఇమ్మంది కొండమ్మ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ సిపిఐ నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



**ఏటూరు నాగారం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురువారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అప్సర్ పాషా,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు చెన్నెం ఎల్లయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కేంద్రం కృషి

### నారాయణపేటలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన బండి సంజయ్



**నారాయణపేట, డిసెంబర్ 26 (నిఘస్ న్యూస్):** మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో లో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ శాలం, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పూల మొక్కలు అందజేశారు. అనంతరం కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ పిల్లలను ఊరి పేరు, మండలం, జిల్లా పేరు అడిగి వారితో జవాబు రాబట్టారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొని ఇల్లందు మీదుగా హైదరాబాద్ వెళ్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్,స్త్రీ శిశు ,సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను బొజ్జాయి గూడెం సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేలు పట్టణ కార్యదర్శి మహ్మద్ జాఫర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి చిట్టిబాబు. ఎస్.కె.జానీ. పింగళి నరేష్ కొండూరి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతె జగన్నాథం మృతి కళా రంగానికి తీరని లోటు

### దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన చెక్క తీగల తోలు బొమ్మలాట మోతె జగన్నాథం మృతి కళా రంగానికి తీరని లోటు అని తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. జగన్నాధం ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'బొమ్మలోల్లు' అని ఆప్యాయంగా పిలుచుకునే మోతె జగన్నాథం, చెక్క తీగల తోలు బొమ్మలాట ద్వారా శతాబ్దాల నాటి కథా సాంప్రదాయాన్ని పరిరక్షించడానికి అంకితమైన కళాకారుల బృందానికి నాయకత్వం వహించాడు. 2006లో ఢిల్లీలోని నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ తో జగన్నాథం బృందంతో కలిసి పనిచేసిన విషయాన్ని వేదకుమార్ గుర్తు చేసుకున్నారు. జగన్నాథంకు పద్మశ్రీ దక్కేలా ప్రయత్నం జరుగుతున్న సంధర్భంలో ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

### ఫిబ్రవరి 6 నుండి 9 వరకు

### శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహణ

**శ్రీకాకుళం, డిసెంబరు 26 (నిఘా న్యూస్):** ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలు విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు. ఫిబ్రవరి 6-9 తేదీలలో శ్రీకాకుళంలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 22వ మహాసభల ను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారత యువజన సమాఖ్య 22వ మహాసభలు శ్రీకాకుళంలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని, ఈ 22వ మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చన్నాయుడు, అధ్యక్షులుగా సిపిఐ సీనియర్ నాయకులు సిహెచ్ సుందర్ లాల్,చీఫ్ పాట్రన్స్ గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు,



విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎం.యుగంధర్, కోశాధికారిగా చాపర వెంకటరమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొన్న శ్రీనివాసరావులతో పాటు పాట్రన్స్ గా శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి,పలాస శాసన సభ్యులు గౌతు శిరీష, ఆముదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్, పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందు, ఇచ్ఛాపురం శాసన సభ్యులు బెందాళం అశోక్ బాబులతోపాటు శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు,విద్యాసంస్థల అధినేతలు, ప్రముఖులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. మహాసభ ప్రారంభ కార్యక్రమం ఫిబ్రవరి 6న ఇరవై ఆరు జిల్లాల నుండి ఐదు వేల మంది యువకులతో యువజన ప్రదర్శన, బహిరంగ సభ, 7,8,9 తేదీల్లో ప్రతినిధుల సభలో ఆరు వందల మంది యువజన ప్రతినిధులు పాల్గొంటున్నారనీ తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ, వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రుపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ మాజీ కార్యదర్శి లండ వెంకటరమణ, ఏఐవైఎఫ్ నాయకులు కర్ణ వీరుడు ఆమోష్, అరవింద్, వసంతరావు, గిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు కరెంట్ ఛార్జీల పెంపుపై పోరుబాట

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 25 (నిఘా న్యూస్):** 27న జరిగే కరెంట్ ఛార్జీల పెంపుపై పోరుబాట ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు, చంద్రబాబు నాయుడు అలవికాని హామీలు ఇవ్వడమని, ఆయనకు కేవలం పదవీ కాంక్ష, పుత్రుని రాజకీయ భవిష్యత్తే తప్ప ప్రజలు హామీలు అమలు చేయని పక్షంలో ప్రజాగ్రహానికి గురి అవుతామనే బాధ వుండదని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి మాత్రం నిజాయితీగా కేవలం తాను చేయగలిగినవే చెప్పారని వివరించారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు విద్యుత్ బిల్లులు పెంచమని, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పి ప్రస్తుతం 6 నెలలకే విద్యుత్ బిల్లులు పెంచారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం 5 సంవత్సరాలు ముగిసే లోపు పేద, మధ్య తరగతి ప్రజలు ఒక ఫ్యాన్, ఒక లైట్ కు పరిమితం కాక తప్పదని వివరించారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ బిల్లులు పెంచ కూడదని, ఇందుకోసం తాము నిరసన తో పాటు రిలే దీక్షలు,



నిరాహారదీక్షలకు సిద్ధమని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాలలో జరిగే ఈ నిరసనలో ప్రొద్దుటూరు జరిగే నిరసన ర్యాలీ వసంతపేట సాయిబాబా దేవస్థానం నుండి ప్రారంభమై 1 టౌన్ సర్కిల్, గాంధీ రోడ్డు, మున్సిపల్ ఆఫీసు రోడ్డు మీదుగా పవర్ హౌస్ రోడ్డు వరకు సాగి, అక్కడ నిరసన, డిఈ కి వినతిపత్రం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు పాల్గొని ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, సోములవారిపల్లె ఎంపిటీసి వెంకటేష్, నాయకులు భీమునిపల్లె నాగరాజు, కాశయ్య, మార్తల ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను వదిలి పెట్టం.. క్షమాపణ చెప్పాల్సిందే

### డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి

**వరంగల్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర హెూం శాఖ మంత్రిగా కొనసాగుతూ పార్లమెంటు సాక్షిగా అదే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పేంతవరకు వదిలిపెట్టమని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ స్పష్టం చేశారు.గురువారం గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని లేని పక్షంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నూటికి 90 శాతంకు పైగా ఉన్న బహుజన సమాజానికి ముమ్మాటికి దేవుడు అంబేద్కర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర



అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, మాల మహానాడు నాయకులు కొమ్ము మల్లస్వామి, తుప్పరి నర్సయ్య,డిబీఎఫ్ నాయకులు మాదాసి కట్టమల్లు, జన్ను సాంబయ్య, కొమ్ము ఆనందం, మంద ఐలయ్య, బొట్ల ఆనందం, గుండాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కాలపు ఒప్పందాలను అమలుకు ధర్నా







**శ్రీకాకుళం, డిసెంబరు 26 (నిఘా న్యూస్):** మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.బలరాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్దసీ ఆధ్వర్యంలో సిఐటీయూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కడం అన్యాయమని విమర్శించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులైన నీటి సరఫరా, వీధిలైట్లు,యూజీడి కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 అమలు చేయాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటి, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పర్మినెంట్ ఉద్యోగులకు 12వ పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అవసరాలకను గుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని,వాహనాల మరమ్మతులు చేయాలని, పనిముట్లు వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర కమిటీ నాయకులు కళ్యాణ. రాజు, అరుగుల. రాము, ఎ.మోహన్, ఎన్.పార్వతి, గిరిజాశంకర్,సోమేష్ మణికంఠ,త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు

**మల్కాజిగిరి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు శత జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. అందులో బాగంగా మల్కాజిరిలో సీపీఐ నాయకులు కార్యకర్తలు ఎర్ర జెండాను ఆవిష్కరించి వంద సంవత్సరాల ప్రజా పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. వినాయక్ నగర్, ఐఎన్ నగర్, నేరేడ్మెట్ చౌరస్తాలో అరుణ పతాకాలు ఆవిష్కరించడం జరిగింది. మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి డీ జీ సాయిల్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుత ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద పురుడు పోసుకొని వంద సంవత్సరాల జీవన పోరాటం సాగిస్తున్న ఈ ఎర్ర జెండాకు మరణం లేదన్నారు. రాజకీయ రంగంలో అనేక పార్టీలు పుట్టాయి. అందులో కొన్ని వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడం కోసం లేదా స్థానికంగా ఏర్పడిన బేదాభిప్రాయాలు, పదవికాంక్ష స్థానిక అవసరాల కోసం పుట్టుకొచ్చాయి అన్నారు. కానీ ప్రజల కోసం మాత్రమే పుట్టిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. భారత రాజకీయ చిత్రపటంపై అనేక పార్టీలు పుట్టాయి కొన్ని పార్టీలు చరిత్ర లేకుండా పోగా భవిష్యత్తు సామాజిక పురోగమన లక్షణాలు లేకుండా వ్యక్తుల ఆశాల కోసం పని చేశాయి. మరి కొన్ని పార్టీలు ఎంత త్వరగా ఎదిగాయో అదే స్థాయిలో కనుమరుగై పోయాయి. కానీ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలుగా దేశంలో పీడిత తాడిత శ్రమజీవుల రైతు విద్యార్థి యువజన సమస్యలపై నిరంతరం పోరాడితునే ఉందని సాయిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ సిపిఐ మండల నాయకులు కె.అశోక్ జే రాములు బి.యాదగిరి ఎస్.కె.అజీజ్ ఆర్ వెంకటేష్ యూసుఫ్ సిహెచ్ ఆనందరావు జె.వెంకటరమణ ఆరేపల్లి కమలాకర్ డీజే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కవితకు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం నేత

### ఇమాంల వేతనాలపై శాసనమండలిలో ప్రశ్నించిన కవిత



**మేడిపల్లి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఇమాం, మౌజంల పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలిలో ప్రశ్నించడంతో వేతనాలు విడుదలయ్యాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎంకే బద్రుద్దీన్ తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో ఇమాం,మౌజంలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బద్రుద్దీన్ మాట్లాడుతూ ఇమాం, మౌజంలకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ కవిత శాసనమండలిలో ప్రస్తావించడంతో ప్రభుత్వం వెంటనే రెండు రోజులలో వేతనాలు విడుదల చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వందలాది ఇమాం, మౌజంలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. తిరిగి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బోడుప్పల్ ముస్లింల శ్మశాన వాటిక భూమిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు నాసియా అలీం,జాగృతి విద్యార్థి విభాగం మేడ్చల్ జిల్లా కన్వీనర్ షఫీ, బోడుప్పల్ మైనారిటీ సెల్ అలీ, ఖాదర్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

### సిపిఐ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి డీజీ సాయిలు గౌడ్



**మేడిపల్లి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, భగత్ సింగ్ నగర్ కాలనీలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశంలో పుట్టి డిసెంబర్ 26 నాటికి వందేళ్లు అవుతున్న సందర్భంగా, శతాబ్ది ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్థానిక భగత్ సింగ్ నగర్ లో మహేశ్వరీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ హాజరై భారత కమ్యూనిస్ట్ పార్టీ జెండావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సాయిలు గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంలో జిల్లా వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీ అధికారం ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల పక్షమే పని చేస్తుందని, పీడిత, తాడిత, కార్మికుల, కర్షకుల, పేద వర్గాల కోసమే నిత్యం పనిచేసే పార్టీ అని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, సమసమాజ స్థాపన కోసం, దేశంలో ఉన్న ప్రతి పౌరుడు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కోరుకునేది, ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు జె.లక్ష్మి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహా, సిపిఐ శామీర్పేట మండల కార్యదర్శి డీజీ నరేంద్రప్రసాద్, బాలరాజ, ప్రమీల, జ్యోతి, మాధవి, మహాలక్ష్మి, నీలిమ, నర్సమ్మ, బాలు, నీలబాలు, కృష్ణ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగివున్న లారీని ఢీ కొన్న కారు

### మహిళ మృతి: స్వాములకు గాయాలు



**వేములవాడ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** వేములవాడ డివిజన్ బోయినపల్లి మండలం వెంకట్రావ్ పల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్టిన కారు. కారులో ఉన్న మహిళ మృతి, మరొక మహిళ, ఇద్దరు అయ్యప్ప స్వాములకి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలించారు. మృతురాలు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన మహిళగా గుర్తింపు. వేములవాడ నుండి కరీంనగర్ వెళ్తుండగా జరిగిన ఘటన దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన టిపిసిసి జనరల్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్.

*-కరీంనగర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):*

## ఐటీడీఏ ఏపీవో భీమ్ రా మృతి



**ఏటూరు నాగారం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల ఐటిడిఏలో ఇటీవల ఏపీవో బాధ్యతలు స్వీకరించిన భీమ్ రావు కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతూ విధులు నిర్వహిస్తూన్నారని తోటి ఉద్యోగస్తులు తెలిపారు. కాగా బుధవారం రాత్రి అస్వస్థతకు గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు.

## జ్యోతి ఫుడ్స్ ఆధ్వర్యంలో నేడు జాబ్ మేళా

### జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరులో శుక్రవారం సుమారు 300 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసేందుకు జ్యోతి ఫుడ్స్ ఆధ్వర్యంలో వివిధ రకాలైన నాన్ వెజ్ పచ్చళ్ళు, ఫామింగ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో పని చేయుటకు రాయలసీమ ప్రాంత వాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రొద్దుటూరు పట్టణంలో మూడు రోజులపాటు 27 28 29 తేదీలలో జాబ్ వేల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జ్యోతి ఆధ్వర్యంలో తెలంగాణలో పెద్ద ఎత్తున ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జ్యోతి ఫుడ్స్ కంపెనీ లోగో ఆవిష్కరణకు 27 శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సదాశివ, అజయ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

### కొండపాక బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్



**సిద్దిపేట, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఉద్యమ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సిగ్గుచేటని కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇలా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఓయూ విద్యార్థి సంఘాలను ఏకం చేసి సమైక్యాంధ్రుల పాలనను వ్యతిరేకిస్తూ క్రియాశీలక పాత్ర పోషించి ఎర్రోల శ్రీనివాస్ ను అక్రమంగా అరెస్టు చేయడం, కొండపాక మండల బీ ఆర్ ఎస్ పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ యువజన నాయకులు ఎమ్ డి ముగ్ధుమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీంపూర్ లో విజయవంతంగా వరి కొనుగోళ్ళు



**తాండూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రం విజయవంతం కావడంతో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మతో పాటు, ఐకెపి కార్యాలయ సభ్యులు ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డికి, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ కి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు సైతం ఐకెపి ఆధ్వర్యంలో కాసింపూర్ గ్రామం తో పాటు, ఏక్ మై గ్రామానికి వరి కొనుగోలు కేంద్రం, కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

# నేడు విద్యుత్ చార్జీలు పెంపుపై వైసీపీ పోరుబాట

### జిల్లా వ్యాప్తంగా నిరసనలను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు



**కోరుకొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతుందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు విద్యుత్ చార్జీలు పెంపుపై వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్లను గురువారం రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నివాసంలో నందు పార్టీ శ్రేణుల సమక్షం లో వైసీపీ జిల్లా అధ్యక్షులు వేణు, జక్కంపూడి రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు.వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. అందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని పార్టీకి సంబంధించిన శ్రేణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నిరసనలు తెలియ జేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి ప్రజలను దగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాజానగరం నియోజక వర్గంలో 27వ తేదీన చేపట్టే నిరసన కార్యక్రమం రాజానగరం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో నిరసన ర్యాలీగా బయలు దేరి విద్యుత్ ఆఫీసులో ఉన్న అధికారు లకు వినతి పత్రాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి,మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి నందేపు శ్రీనివాస్ ఆడపా అనిల్ ఇసుకపల్లి శ్రీనివాస్ మేడబోయిన సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

### వేములవాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



వేములవాడ డిసెంబర్ 26 (నిఘా న్యూస్): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తుల, వాహనాలు వేములవాడకి వస్తుంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నందికమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు,పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని, ప్రస్తుతం ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5 మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు కోట్లతో నావంద్గి సొసైటీ అభివృద్ధి పనులు

### సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి



**తాండూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** నావంద్గి సొసైటీకి అభివృద్ధి పథంలో కొనసాగించడానికి కృషి చేస్తున్నామని సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి వెల్లడించారు. పాలక మండలి సభ్యులతో సమన్వయంగా ఉంటూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి అధ్యక్షతన పాలకమండలి సభ్యులతో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయలతో సొసైటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పెట్రోల్ బంక్, రైస్ మిల్, గోదాం భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయించి, వ్యవసాయ శాఖ మంత్రి, శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. రైతుల రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులకు ఫిబ్రవరి నెలలో అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. వడ్లు పండించిన వారికి బోనస్ రూపంలో 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధరతో వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, అశోక్ చంద్ర గౌతమ్, గోపాల్ రెడ్డి, తదితర డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు



**బోడుప్పల్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం దండు రమేష్ అధ్యక్షతన జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం (రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి. బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె.లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.ప్రమీల, బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి, అధ్యక్షులు సి. హెచ్.మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి, అధ్యక్షులు కే.మహాలక్ష్మి, బి.ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ పోరాటాలకు సిపిఐ చిరునామా

### సీపీఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి



**శ్రీకాకుళం, డిసెంబరు 26 (నిఘా న్యూస్):** దేశ రాజకీయాల్లో,స్వాతంత్ర్య పోరాటం, కార్మిక ఉద్యమంలో సీపీఐ సమరశీల పోరాటాలు చేసిందని సీపీఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి అన్నారు.సీపీఐ శత జయంతి వేడుకలు సందర్భంగా శ్రీకాకుళం మండలం సింగుపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రజలు,కార్మికులు, ఉద్యోగులు,వ్యాపారులు బ్రిటీష్ పాలనలో కట్టుబానిసలుగా ఉన్న సమయంలో 1925 డిసెంబరు25న కాన్పూర్ లో అభ్యుదయ శక్తులు కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి నాంది పలికారని తెలిపారు. దేశ రాజకీయాల్లో,జాతీయోద్యమ ప్రస్థానంలో చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. కూడు, గూడు, గుడ్డ కోసం, భూమి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సుధీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన విప్ల శంఖారావం అన్నారు. కార్మికులు,చేతి వృత్తులు, రైతులు, ఉద్యోగులు, మహిళకు, విద్యార్థులు, యువజనుల సమస్యలపై నిక్కచ్చిగా పోరాడుతున్న వందేళ్ల చరిత్ర సీపీఐ సొంతమన్నారు. వందేళ్లు సందర్భంగా యేడాది పాటు శత జయంతి వేడుకలు జరపాలని జాతీయ పార్టీ పిలుపు మేరకు జిల్లాలో కార్యక్రమాలు చేపడతామని, ప్రజల చెంతకు పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు తీసుకువెళ్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ కృష్ణమూర్తి, చింతు యర్రయ్య, శిమ్మ కరువయ్య, పంచిరెడ్డి అప్పారావు, మూడిదాన భాస్కరరావు, గుడ్ల రామకృష్ణ, దుర్గారావు, కే.రామ్మూర్తి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం గచ్చిబౌలిలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.

*-అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):*

## హకీంపేట గ్రామంలో ఆరోగ్య కేంద్రం ప్రారంభం

### రాష్ట్ర వైద్య సంచాలకులు డా.రవీందర్ నాయక్



**వికారాబాద్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండల పరిధిలోని హకింపేట గ్రామంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి.రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్.రవీందర్ నాయక్, కలెక్టర్ ప్రతిక్ జైన్ తో, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ తో కలిసి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డి. ఐ. జి సత్యనారాయణ, ఎస్పీ నారాయణరెడ్డి, కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య అధికారులు, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ సందడి

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కోరుకొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం బూరుపూడి గ్రామం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటే వినయ్ తేజ స్వగృహం నందు రెవరెండ్ డా.ఎన్.విజయ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ మంచి జరగాలని జీసస్ ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రీ నాగేశ్వర రావు,నక్క రాంబాబు, గణేశుల పోశయ్య,అడపా కనక రాజు,చాటమర్తి దుర్గారావు,బొరుసు బద్రి,యెడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక చింతనకు సమయం కేటాయించండి



**కర్నూలు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఆధ్యాత్మికతతోనే శాశ్వతమైన ఆనందాన్ని పొందగలమని పేర్కొన్నారు. ఏకాదశి సందర్భంగా కర్నూలు నగరం, సంకల్భాగ్ లోని గీతాప్రచార ధామం నందు ప్రతి నెల నిర్వహిస్తున్న సంపూర్ణ భగవద్గీత పారాయణ యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగవద్గీత మానవాళికి అందించిన సందేశం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న అవార్డు గ్రహీత డి.వి.రమణ మాట్లాడుతూ ధార్మిక చింతనకు ప్రతి రోజు ఎంతో కొంత సమయం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరు రమణ, సింహాద్రి రమేష్, మహాబలేశ్వర్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఏకాదశి ప్రసాదాన్ని అందించారు.

# ప్రజా సమస్యలపై నిస్వార్థంగా రాజీలేని పోరాటాలు

- ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ శత జయంతి వేడుకలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్

**ఉప్పల్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** నిస్వార్థంగా అధికార కాంక్ష లేకుండా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులేనని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మల్లాపూర్ సీపీఐ సమితి ఆధ్వర్యంలో నూతన కూడలి వద్ద, రామంతపూర్ లో ఎర్రజెండాను బోస్ ఎగురవేశారు. అనంతరం సీపీఐ శత జయంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈసీఐఎల్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, ఈసీఐఎల్ చౌరస్తా వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, జి.హెచ్.ఎం.సి కార్యాలయం వద్ద జీ.లక్ష్మీ నారాయణ, నాగోల్ డాంగే భవన్ వద్ద సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి.రామ్ నారాయణ,అశోక్ నగర్ వద్ద భిక్షపతి, నాచారం వద్ద శాఖ కార్యదర్శి కృపాకర్ లు ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ సీపీఐ స్థాపన జరిగి వంద సంవత్సరాలైందని, జరిగిన కాలమంతా పోరాటాలు, త్యాగాల చరిత్రేనని వారు అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం గొప్ప పోరాటాలు చేసిందని, మనదేశ విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ పాల్గొన్నదని వారు గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు రక్తం, స్వేదం చిందించిన తరువాతనే మనం పురోగతి సాధించామన్నారు. భారతదేశ చరిత్రలో 1925 డిసెంబరు 26న సీపీఐ




స్థాపన గొప్ప సంఘటనగా నిలిచిపోయిందన్నారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కార సాధన కోసం సీపీఐ అవిరాళంగా కృషి చేసిందని వారు ఉద్ఘాటించారు. స్వాతంత్ర్యం, సమానత్వం, సామాజిక మార్పు, ప్రజాస్వామ్య సూత్రాల పరిరక్షణ కోసం సుదీర్ఘకాలం జరిగిన పోరాట ఫలితంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిన విషయాన్ని కమ్యూనిస్టులు దేశ ప్రజలకు ప్రచారం ద్వారా తెలియజేస్తూనే ఉన్నారన్నారు. వంద సంవత్సరాల క్రితం నాటి వారసత్వాన్ని రక్షించడం, విస్తరించడం, వర్గరహిత, కుల రహిత సోషలిస్టు నూతన ఇండియా కోసం పోరాటంలో విఖ్యాతమైన మన పాత్రను కొనసాగించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పి.లక్ష్మీ నారాయణ,నారా నర్సింహా, భిక్షపతి, నర్సింగ్ రావు, టి. మల్కయ్య, అక్బర్,ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ నేతలు అజీమ్ పాషా ఇర్ఫాన్, గిరి బాబు శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం గచ్చిబౌలి లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి.



*–ఉప్పల్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):*

## పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా: లింగారావు

**సిద్దిపేట, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అపన్నహస్తముగా నిలుస్తుందని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రవీంద్రనగర్ మాజీ సర్పంచ్ వాసరి లింగారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన బసవరాజ్ పోచవ్వ కుటుంబానికి 60వేల రూపాయల చెక్కును అందివ్వగా జక్కుల లక్ష్మీ కుటుంబానికి 13 వేల రూపాయల చెక్కులను గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మాజీ సర్పంచ్ మహాదేవ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, మాజీ ఎంపీపీ పద్మ నరేందర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ఆర్థిక అభ్యున్నతగా కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం మహాదేవ్ గౌడ్ మాట్లాడుతూ రాష్టంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో తోడ్పడుతుందని, వారి కుటుంబాలకు ఆర్థిక తోటుబాటును అందిస్తుందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ఉంటూ నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్టంలో కొనసాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎటువంటి కష్టాలు ఉండవని, సకల జనులకు అండగా నిలిచే



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్(మాదిగ), సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, దుద్దెడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అఖిల్, ఆరేపల్లి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, కనకారావు, ఆరేపల్లి భాస్కర్, నరేందర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల అరెస్ట్‌ను ఖండించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను ఖండిస్తూ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ సరికాదు అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న శ్రీనివాస్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ పై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షునిగా తిరుపతయ్య



**పెబ్బేరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్,కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు,రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను కేబినెట్ నుండి భర్త రఫ్ చేయాలి



**నాచారం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** పార్లమెంట్ లో డా బీ అర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసినా వాక్యాలను ఖండిస్తూ నాచారం డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం గద్ద క్రాంతి కిషోర్ ఆధ్వర్యంలో అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని వారిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నుతలకంటి రాజు,ఆలయ మెంబర్ పూర్ణిమ,ఏర్పుల సుజాత,బొల్లం నరేష్,చిలుక నరేష్, రాకేష్, చందు నాయిక్,అబ్రహం, రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వున్న పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున లక్ష్మి నరసింహా స్వామి, ఆంజనేయస్వామి మూలవిరాట్లకు పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. విశేషంగా నూతన పట్టు వస్త్రాలతో వెండికవచాలు, రంగురంగుల పూలు, గజమాలలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరాలను సమర్పించి భక్తిశ్రద్ధతో పూజించారు. ప్రదక్షణలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది.

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



**ఏటూరు నాగారం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారంలో మండలంలో అకాల వర్షాలు పడడంతో వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘు. అకాల వర్షాలతో వరి ధాన్యాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చి, ఆలస్యం చేయకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జి సి సి,కొనుగోలు కేంద్రం, మహిళ సంఘాల కొనుగోలు కేంద్రాలకు, సొసైటీ కొనుగోలు కేంద్రాల వారికి త్వరగా కొనుగోలు పూర్తి చేపట్టాలని రఘు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు, శివాలయం డైరెక్టర్ దుర్గం కొమరయ్య,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**ధర్మారం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పదిమంది విద్యార్థులు అథ్లెటిక్స్ ఫుట్ బాల్,హ్యాండ్ బాల్,సాఫ్ట్ బాల్ రాష్టస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు.అథెటిక్స్ విభాగంలో టి.మనోజ్ఞ (200 మీటర్లు) ఆర్.పవిత్ర (3000 మీటర్లు), ఓ.సౌజ్ఞశ్రీ ట్రియాథ్లెట్ సిలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్టస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.వీరు హనుమకొండలో ఈ నెల 31 నుండి జనవరి 2 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఫుట్ బాల్ లో బి.అశ్రిత,జి.అశ్విత, ఎం.వైష్ణవి,హర్షిని,రచనలు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్టస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రంగారెడ్డి జిల్లా హకింపేట స్పోర్ట్స్ స్కూల్ లో ఈనెల 27 నుంచి 29 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హ్యాండ్ బాల్ విభాగంలో వైశాలి హనుమకొండలో ఈనెల 27 నుంచి జరిగే రాష్టస్థాయి పోటీలలో పాల్గొంటుందన్నారు.సాఫ్ట్ బాల్ విభాగంలో బి.వైష్ణవి మెదక్ లో రాష్ట్ర పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సిపల్ వివరించారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య ఎం.సంజీవరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కృష్ణయ్య



**బెల్లంకొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఎర్రబాలెం మేజర్ కాలువ ఆయకట్టులో సాగుచేసిన పంట పొలాలపై ఎర్రబాలెం మేజర్ లో డ్రాప్ కి అడ్డుకట్ట వేయడం నీరు కాలువ గట్టుపై నుండి పొంగి పక్కనే ఉన్న పంట పొలాలపై పడి నష్టం జరిగింది.గురువారం మండల వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య, రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. అనంతరం రైతులకు చేయవలసిన జాగ్రత్తలు పిచికారి సంబంధించి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మైనంపల్లి



**మల్కాజిగిరి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం వినాయక నగర్ కు చెందిన జి.మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు చొరవతో 60 వేల రూపాయలు మంజూరు కాగా మైనంపల్లి చేతుల మీదుగా చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వలిగొండలో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు

**వలిగొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి నేటికీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో మన దేశంలోని యువకులు ఆకర్షతులై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి, 1925 డిసెంబర్ 26న మన దేశంలో కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుండి కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు.ఆనాటి నుండి నేటి వరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసి కార్మిక కర్షక శ్రమజీవుల కోసం ఎన్నో మహోతర పోరాటాలు సుదీర్ఘమైన పోరాటాలతో స్వతంత్ర తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలుకొట్టి భారత యూనియన్ లో వీలినం చేయటంలో ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగోని సత్యనారాయణ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుఫల అభిలాష్,



వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల కౌన్సిల్ సభ్యులు నరిగే యాదయ్య, సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, మేడి దేవేందర్, నార్కట్పల్లి మచ్చగిరి, బత్తుల బిక్షపతి, బుర్ర మల్లేశం పట్టే వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని సీఎం ఆకాంక్షించారు.

*-కరీంనగర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):*

## వేములవాడలో సీపీఐ ఆవిర్భావ వేడుకలు




**వేములవాడ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలో సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా పట్టణంలోని మహంకాళి గుడి నుండి మహాలక్ష్మి వీధి వరకు సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి నిర్వహించారు ఈ సందర్భంగా కడారి రాములు సీపీఐ జెండా ఎగ రెసి మాట్లాడుతూ భారత దేశానికి ప్రజాస్వామ్యానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని అప్పటి మేధావులు గుర్తించి 1925 డిసెంబర్ 26 నాడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో హస్రత్ మొహాని చెట్టియర్ ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ ఆవిర్భావం చెందిందని ఆనాటి నుండి ప్రజాపోరాటాలు భూమి కోసం భుక్తి కోసం స్వతంత్ర ఉద్యమం లో వేలాది మంది కమ్యూనిస్టులు పాల్గొన్నారని ఎందరో సీపీఐ పార్టీ కార్యకర్తలు అమరుల త్యాగం మారువలేనిదని తెలంగాణ సాయుదపోరాటం లో సీపీఐ పాత్ర ఎనలేనిదని ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని అన్నారు ఈకార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న... మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఒక మహిళ గురువారం అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావును ఫోన్ ద్వారా సంప్రదించగా, హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సుబహన్, నరసింహ, సుమన్, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తి శ్రీను సోదరుడి వివాహం



**గోకవరం, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కోడి కత్తి శ్రీను( జనపల్లి శ్రీనివాసరావు) సోదరుడు జనపల్లి లక్ష్మణరావు కాశి ఇందిర ల వివాహా గురువారం బౌద్ధ ధర్మ విధానంలో జరిగింది.ఆ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి ట్టా వరప్రసాద్, పిట్టా జానకి రామా రావు, ఈ వివాహానికి వివాహ కర్తగా గిడ్ల వీర ప్రసాద్,కోడి కత్తి లాయర్ ప్రముఖ న్యాయవాది సలీమ్ వ్యవహరించారు. వివాహం గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం టానేలంక గ్రామంలో జరిగింది నూతన వధూవరులను రిపబ్లిక్ క్ పార్టీ ఆఫ్ ఇండియా డాక్టర్ పిట్ట వరప్రసాద్ బృందం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్దూర్ బస్టాండ్ దుస్థితి మారేది ఎన్నడు..?

- మూత్రశాలలకు అడ్డగా మారిన ఆర్టీసీ బస్టాండ్
- డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ మహ్మద్ అలీ






**మద్దూర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ మూత్రశాలలకు అడ్డగా మారిందని, డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ మమ్మద్ అలీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు, విద్యార్థులు ఈ బస్టాండ్ కు వస్తుంటారు. కానీ దుర్వాసనకు ఇక్కడ వేచి ఉండలేక పోతున్నామని ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మూత్రశాలలు ఉన్న, అవి పరిశుభ్రంగా లేకపోవడంతో, బస్టాండ్ వెనకాలనే మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసనకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ బస్టాండ్ లో ఉన్న, మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రత చేయకపోవడంతో అవి దుర్వాసన వస్తున్నాయని ప్రయాణికులు మండి పడుతున్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో ఉన్న ఈ ఆర్టీసీ బస్టాండ్ దుర్వాసనతో నిండిపోవడంతో ప్రజాసంఘాల నాయకులు, పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆర్టీసీ అధికారులకు ఈ బస్టాండ్ పర్యవేక్షణకు కనుమరుగైందని, పందుల బెడద దుర్వాసనతో నిండిపోయిన ఈ బస్టాండ్ ను పట్టించుకునే నాధుడే లేరని, ప్రయాణికులు స్థానికులు తెలిపారు. ఆర్టీసీ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మూత్రశాలలు మరుగుదొడ్లు, పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ప్రయాణికులు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం దళారులను నమ్మకండి



- అర్హతలు ఉంటే తప్పకుండా వస్తుంది
- ఇందిరమ్మ మోడల్ నమూన ఇంటికి శంకుస్థాపన

**దమ్మపేట, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా దమ్మపేట మండల పరిధిలోని నాచారం, గున్నేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆది నారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ నమూన ఇంటికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇది ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇందిరమ్మ ఇళ్ళని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లను సంక్రాంతి పండగ సందర్భంగా విడుదల చేయనున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. అదేవిధముగా అశ్వారావుపేట నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రభుత్వం ఇవ్వాలనుకున్న 3500 ఇండ్ల కంటే ఎక్కువనే కేటాయిస్తుందని పొంగులేటి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎలాంటి లాబింగ్ చేయాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ హయాంలో అందుతుందని భరోసా కల్పించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎవరైనా లంచాలు తీసుకున్నారా అనే వివరాలు స్వయంగా కొందరికి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ



**జవహర్ నగర్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మండల. పూజను అంగరంగ వైభవంగా కలాడి శంకరాచార్య పీఠం పూజ ఆచార్యులు చేతుల మీదుగా వైభోవక్తంగా కలశపూజ, గణపతి పూజ, గణపతి హెూమం, సుబ్రహ్మణ్యేశ్వర పూజ, అయ్యప్ప స్వామి అభిషేక పూజ, అయ్యప్ప స్వామి ఆరాధన పూజ, అయ్యప్ప స్వామి నీ జవహర్ నగర్ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించడం జరిగింది. అనంతరం అన్నదాన ప్రభువు. ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ హాజరై మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామిఆశీర్వాదాలతో జవహర్ నగర్ ఎప్పుడు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించానని అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గూప్త హాజరై మాట్లాడుతూ పిలిస్తే పలికే దైవం అయ్యప్ప స్వామి, జవహర్ నగర్ ప్రజలకు అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. అన్నారు. నరేష్ గురు స్వామి, జమల్పూర్ నవీన్ గురుస్వామి, శ్రీ మన్ స్వామి, బోయిన్పల్లి నరసింహ గురుస్వామి, చెన్నారెడ్డి గురుస్వామి, కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ గురుస్వామి, గొడుగు వేణు, సంతోష్ గుప్తా గురుస్వామి, సిద్దేశ్వర గురుస్వామి, శ్రీనాథ్, రాజశేఖర్ గురుస్వామి, కమలాకర్ గురు స్వామి, రాజు గురు స్వామి, అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లిలో సిపిఐ సమావేశం



**వలిగొండ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గోపరాజుపల్లి గ్రామ శాఖ సమావేశం పాలకూర్ల రఘుపతి అధ్యక్షతన జరిగింది. ఇటీవల కాలంలో చనిపోయిన నాయకులు పోటు ప్రసాద్ బాల మల్లేష్ రొయ్యల కృష్ణమూర్తి కు ఇతర చనిపోయిన నాయకులకు సంతాపం ప్రకటించడం జరిగింది. శాఖ కార్యదర్శి సలిగంజి కృష్ణకుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు గ్రామం మండల స్థాయిలో జెండా దిమ్మెల జెండాలు ఎగరవేయాలని పిలుపునివ్వడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ 1925న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ లో ఆవిర్భవించింది. వంద సంవత్సరాల కాలంలో ఎనలేని త్యాగాలు చేయడం జరిగినది లక్షల ఎకరాలు భూమి పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు డిసెంబర్ 30 తేదీ నాడు నల్లగొండలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, దొండ నరసయ్య, యాస జనార్దన్ రెడ్డి, ఎనుగుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థికి ఎంత మెజారిటీ తెప్పించారు..!

### కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కొత్తపల్లి పంచాయతీలో కూటమి అభ్యర్థికి ఎంత మెజారిటీ తెప్పించారో తెలపాలని మున్సిపల్ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని తామే ఓడించామని ప్రగల్బాలు పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో కొత్తపల్లె పంచాయతీ పరిధిలో వైసీపీ కన్నా కొనిరెడ్డి శివచంద్రారెడ్డి బలపరిచిన తెలుగుదేశం పార్టీకి కేవలం 73 ఓట్లు మాత్రమే మెజారిటీ వచ్చిందని గుర్తు చేశారు. కొనిరెడ్డి సొంత గ్రామం కానపల్లెలో వైసీపీకి మెజారిటీ రావడంలో కొనిరెడ్డి సత్తా ఏమిటో స్పష్టమైందన్నారు. సొంత గ్రామంలో మెజారిటీ సాధించలేని కొనిరెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని తానే ఓడించామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాలలో టిడిపికి వందలు, వేల మెజారిటీ రాగా కొత్తపల్లెలో 73 ఓట్లు మెజారిటి తెచ్చుకున్న కొని రెడ్డి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గెలుపులో తన పాత్ర ఉందంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత గ్రామ వార్డు ఎన్నికలలో జగన్ బొమ్మతోనే కొడిరెడ్డి కుమారుడు పోటీ చేసి గెలుపొందిన సంగతిని గుర్తు చేశారు. అప్పుడే జగన్ ను వదిలి టిడిపి పక్షాన పోటీ చేసి ఉంటే నీ సత్తా ఏమిటో బయటపడి ఉండేదని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో కొత్తపల్లె పంచాయతీ లో 73 ఓట్ల మెజారిటీ తెచ్చుకున్న కొండి రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని విమర్శించే అర్హత కోల్పోయారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రగల్బాలు మాని స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వైసిపి యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ సాగర్‌లో... సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ గురువారం హుస్సేన్ సాగర్‌లో ఘనంగా ప్రారంభమైంది. రికార్డు స్థాయిలో 15జిల్లాల నుంచి 131మంది క్రీడాకారులు ఆరు విభాగాల్లో పోటీ పడుతున్నట్లు తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుహేమ్ షేక్ పేర్కొన్నారు. తొలిరోజు ప్రతికూల వాతావరణంలోనూ హుస్సేన్ సాగర్ జలాల్లో సెయిలర్లు రంగు రంగుల బోట్లలో ట్రెయినింగ్, ప్రాక్టీస్ తో సందడి చేశారు. తెలంగాణ సెయిలింగ్ సంఘం, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ దేశంలోనే అతిపెద్ద చాంపియన్‌షిప్‌లలో ఒకటని, రాష్ట్ర చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 29 వరకు జరుగుతాయని తెలిపారు. తెలంగాణలో ప్రతిభా వంతులను గుర్తించి తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం అన్నారు. చైనాలో జరిగే 2026 ఆసియా క్రీడలు, లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌పై దృష్టి సారించామని సుహేమ్ షేక్ తెలిపారు.

## మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించండి

### జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే శ్రీహరి



**నారాయణపేట, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** మక్తల్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని మక్తల్ రెవెన్యూ డివిజన్ సాధన సమితి అద్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ కు అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్న సందర్భంలో మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ అంశంలో ప్రభుత్వానికీ సానుకూలంగా నివేదిక పంపాలని అఖిల పక్షం అధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. కలెక్టర్ స్పందించి తప్పకుండా మక్తల్ రెవెన్యూ డివిజన్‌ఏర్పాటు చేయడానికి అనుకూలమైన రిపోర్టును పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ.సలీం, ఎస్.కిరణ్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.భాస్కర్ పాల్గొన్నారు.

## డాక్టర్లు సమయపాలన పాటించాలి

### రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్



**వికారాబాద్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ వెల్లడించారు. బొంబరోస్పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణతో కలిసి పర్యటించి ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఔషధాల నిలువ గదిని, వ్యాక్సిన్ నిల్వ ఉంచు రిఫ్రిజిరేటర్ ను పరిశీలించారు. అదేవిధంగా పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు.

## ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ

### బిరియాని పంపిణీ పై పోలీసులకు అధికారుల ఫిర్యాదు



**వేములవాడ, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న ఆలయంలో అన్యమతస్తులు కొందరు బిర్యానీల పంపిణీ చేయడంపై స్పందించిన ఆలయ అధికారులు. అన్యమతస్తులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఆలయ అధికారులు. ఉదయం, ఆలయ అర్చకులచే పుణ్యాః వచన కార్యక్రమం నిర్వహించి, ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ చేసినట్లు అధికారుల వెల్లడి.

## మహిళా కూలీలతో పొంగులేటి ముచ్చట్లు

- మీ ఇంటి వాచీలో నా బొమ్మ ఉంది గుర్తు పట్టారా...?
- నేను మీ పొంగులేటి శీనన్నను
- అశ్వారావుపేట పర్యటనలో మంత్రి మాటామంతి
- సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ



**అశ్వారావుపేట, డిసెంబర్ 26(నిఘా న్యూస్):** అక్కా చెల్లమ్మలు బాగున్నారా సొంత ఇళ్లున్నాయా మీకు ఇంతకీ నేనెవరో తెలుసా, మీ ఇంటి వాచీలో నా బొమ్మ ఉంది గుర్తు పట్టారా, అంటూ మహిళా కూలీలతో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాసేపు సరాదాగా ముచ్చటించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనకు గురువారం వచ్చిన ఆయన అశ్వారావుపేట మండలంలో తన పర్యటనను ముగించుకుని ములకలపల్లి వెళ్తూ మార్గమధ్యలో శనగకాయలు శుభ్రపరుస్తున్న మహిళా కూలీలను చూసి ఆగారు. వారితో కాసేపు సరాదాగా సంభాషించారు. చేతికి గాజులు వేయించుకోమని చెప్పి కొంత నగదును అందించారు. అదేవిధంగా కొద్ది దూరం వెళ్ళాక మరొక ప్రాంతంలో ఆగి అక్కడ ఉన్న మహిళలతో మాట్లాడి సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని నచ్చినట్టు కట్టుకోమని హామీ ఇచ్చారు.

## కొమిరెడ్డి అవినీతిని నిరూపిస్తా

- అవినీతి నిరూపించ లేకపోతే రాజీనామా చేస్తా
- మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** కొనిరెడ్డి అవినీతి నిరూపిస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎకరా 37 సెంట్లు కలిగిన స్మశాన స్థలాన్ని చదును చేస్తూ ముళ్ళకంపను తొలగించేందుకు 600టిప్పర్ల మట్టిని తెచ్చి గుంతలు పూడ్చానని చెప్పడాన్ని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం 15 సెంట్ల పరిధిలో ఉన్న గుంతలు మాత్రమే మూడు లేదా నాలుగు అడుగుల మేర పూడ్చారని మిగతా స్థలమంతా గతంలోని చదునుగా ఉందని కానీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఒక ఎకరం 37 సెంట్లు మట్టి తేవడం సాధ్యం కాదన్నారు.

గతంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు సర్పంచ్ కొనిరెడ్డి భూమి పూజ చేసిన సమయంలో కొన్ని యూట్యూబ్లలో భూమి చదునుగా ఉండటం స్పష్టంగా కనబడుతోంది అన్నారు. అలాంటప్పుడు 40లక్షల రూపాయలు కేవలం కంపెనీ తొలగించి 15సెంట్ల పరిధిలో ఉన్న గుంతలు పూడ్చడానికి ఖర్చు పెట్టారనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పనులలో సర్పంచ్ కొమిరెడ్డి అవినీతికి పాల్పడ్డాడని నిరూపిస్తే సర్పంచు పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమా అని నిరూపించలేక పోతే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమని బంగారెడ్డి సవాల్ విసిరారు. స్మశాన స్థలంలోనే బోర్లు వేసి లూజు సాయిల్‌ను బట్టి సత్య అసత్యాలు స్పష్టమవుతాయని వివరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి నాయకులు వినోద్ గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి




### జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలోఎస్పీకి ఫిర్యాదు

**తిరుపతి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** ఓ దినపత్రిక లో ప్రచురించిన న్యూస్ పైన ఆ పత్రిక ప్రతినిధికి పాకాలకు చెందిన వార్డు మెంబర్ రావిళ్ళ మోహన్ నాయుడు ఫోన్ చేసి ఎవడ్రా న్యూస్ రాసింది, నువ్వు జర్నలిస్ట్ అయితే నాకేంటి, నిన్ను నీ బ్యూరో అంత తేలుస్తాం, రికార్డ్ చేసుకో, కేసు పెట్టుకో భయపడేది లేదు అంటూ బెదిరించి, వార్నింగ్ ఇచ్చి, నోటికి వచ్చినట్లు తిట్టడం జరిగింది. జరిగిన సంఘటనపై గురువారం తిరుపతిలోనే వివిధ జర్నలిస్టుల సంఘాలు ఆధ్వర్యంలో తిరుపతి ఎస్పీకి అతని మీద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు కోలా లక్ష్మీపతి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు మబ్బు నారాయణరెడ్డి, తిరుపతి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ విజయ్ యాదవ్, గిరిధర్, ఉమాపతి, ప్రవీణ్, ఫోటోగ్రాఫర్ ప్రవీణ్, పరమేష్ రాజు, రాజేష్,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో తమిళనాడు గవర్నర్ పూజలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి తమిళనాడు రాష్ట్రం గవర్నర్ ఆర్ఎన్ రవి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు వారిని దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కు దేవస్థానం డిప్యూటీవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి,ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ అండ్ సి.ఎస్. ఓ నాగభూషణం యాదవ్, పి.ఆర్.ఓ రవి, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు



**చొప్పదండి, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** పోలీసులపై దాడి చేసి వారి వాహనం అద్దం పగలగొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే చొప్పదండి ఎమ్మెల్యే గారు మండలంలోని జి ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాలు లో ఒక పెళ్లికి హాజరైనారు వారికి బందోబస్తు గురించి ఇద్దరు కానిస్టేబుల్స్ ని అక్కడికి పంపించడం జరిగింది. ఒక వ్యక్తి తాగి గలాటా చేస్తున్నాడని పెళ్లిలో న్యూసెన్స్ చేస్తున్నాడని ఎక్కువ ఫోర్సు కావాలని ఫోన్ రాగా ఎస్సై సిబ్బంది కలిసి వారి ఇన్నోవా వెహికల్ లో అక్కడికి వెళ్లగా అక్కడ మండల శ్రీనివాస్ తండ్రి రాములు గుమ్లపూర్ గ్రామం అనే వ్యక్తి తాగి గొడవ చేస్తున్నాడు అని అదుపులోకి తీసుకుందామని ప్రయత్నించగా పోలీస్ వారిని అడ్డగించి తిట్టి వారిని కొట్టగా ఎస్ఐ కుడి చేతికి గాయమైనది. కానిస్టేబుల్ నరసింహ కి దెబ్బలు తగిలినవి అంతటితో ఆగకుండా పోలీస్ వారి వెహికల్ ఇన్నోవా మీద బండరాయితో దాడి చేయగా ఇన్నోవా వెహికల్ వెనకాల అద్దం పగిలి డ్యామేజ్ అయినది ఇట్టి ఫిర్యాదు మేరకు మండల శ్రీనివాస్ అనే వ్యక్తి పోలీసుల మీద దాడి చేసినందుకుగాను, వారి వెహికల్ ధ్వంసం చేసినందుకు గాను కేసు నమోదు చేయడం జరిగింది.

## రాజన్న ఆలయ హుండీలోని డబ్బులు చోరీ



**వేములవాడ డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** దక్షిణ కాశి వేములవాడ రాజన్న దేవాలయంలో భద్రత లోపిస్తుందని సిబ్బంది నిర్లక్ష్యం పర్యవేక్షణ లేక పోవడమేన ప్రధాన ఆలయంలో హుండీ నుండి డబ్బులు చోరీ చేస్తున్న వ్యక్తిని గమనిచక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. నిత్యం వేలాది భక్తులతో కిటకిటలాడే రాజన్న ఆలయంలో భక్తులు కానుక ల రూపేణా డబ్బు రూపేణా హుండీలో వేసి మొక్కులు చెల్లించుకొంటారు హుండీ నిండిన వెంటనే అధికారులు దాన్ని గమనించి నిండిన హుండీ తొలగించి వేరొక హుండీ ఏర్పాటు చేయాలి కానీ నిర్లక్ష్యం వల్ల రాజన్న హుండి నుండి సునాయాసంగా డబ్బులు దొంగిలించిన వైనం సీసీ ఫుటేజీలో రికార్డ్ అయ్యింది. మైనర్లు భక్తుల్లా వచ్చి హుండీలో డబ్బులు కాజేసినట్లు తెలుస్తుంది. వారిని ఆలయ భద్రతా సిబ్బంది పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆలయ భద్రతకు సరైన చర్యలు ఉన్నత అధికారులు తీసుకోవాలని భక్తుల మనోభావాలు దెబ్బతినే సంఘటనలు జరగకుండా చూడాలని భక్తులు విజ్ఞప్తి చేశారు.

## శ్రీశైలం భూ నిర్వాసితులకు ఉద్యోగాలను కల్పించాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు దారాసింగ్



**పెబ్బేరు, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన నిర్వాసితులకు 98జో ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరులోని జూరాల కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నిర్వాసితుల కార్యాచరణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం చాలా గ్రామాల రైతులు భూములు త్యాగం చేసి, ఇండ్లను కోల్పోయి, ఊళ్లు కాళీ చేసి వెళ్లడం జరిగిందన్నారు.

ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయాయాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో శ్రీశైలం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సురేష్, రంగస్వామి, దాగోజీ, గోవిందు, కృష్ణయ్య, శ్రీనివాసులు, గోపాల్ నాయుడు, ఖాదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com